దశ
నిజం.. నిర్భయంగా..

02
మంగళవారం
12-8-2025
WWW.
DASHANEWS
.COM




## మా స్కూల్ కు దారి ఏది...

**నాచారం దశ:** మా స్కూల్ కి దారి ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ నాచారం లో వెస్లీ స్కూల్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, సదానంద్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా దాతల సహాయం తో పేద విద్యార్థుల కోసం వెస్లీ స్కూల్ ఎయిడ్ ఎయిడ్ పాఠశాల నడుస్తుందని అలాంటి స్కూల్ కు ఈ రోజు దారి లేకుండా పోయిందని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ వరకు సి సి రోడ్డు వేసిన ప్రభుత్వం స్కూల్ నుండి కొద్ది దూరం వరకు వేసి ఆపేసిందన్నారు. ఎన్నో సంవత్సరాలు గా విద్యార్థులు నడుస్తున్న దారి లో ఒకరు తమ జాగా అంటూ కాంపౌండ్ వాల్ కట్టుకోగా మరొకరు ఏకంగా భవన నిర్మాణానికి శ్రీకారం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ ముందు నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు తమ పాఠశాల దారి ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అట్టి నిర్మాణాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థుల పాఠశాల కు దారి చూపాలని పూర్వ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వరలక్ష్మి, రిటైర్డ్ పి ఈటి ఇమన్యూల్, స్కూల్ టీచర్ కోటేశ్వర్, స్కూల్ పూర్వ విద్యార్థులు బీ విశ్వం గౌడ్, జి ప్రభాకర్ గణేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి సార్లు..!



- **పసుమాముల గ్రామం లలితానగర్ కాలనీ వాసులు**
- **రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు**

**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** భూకబ్జాదారుల చేర నుంచి మా ప్లాట్లను కాపాడి.. మాకు న్యాయం చేయాలని లలితానగర్ కాలనీవాసులు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ నారాయణరెడ్డికి, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డికి, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డిలకు భూకబ్జాదారుల చేర నుంచి.. తమకు న్యాయం చేయాలంటూ వినతి పత్రాలు అందజేశారు. అనంతరంగా కాలనీ అధ్యక్షులు కె. సత్యనారాయణ మాట్లాడుతూ..గతంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పసుమాముల గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 407, 408, 412లలో 19 ఎకరాల్లో గుర్రం అంజిరెడ్డి, గుర్రం సత్తిరెడ్డిలు 1980లో సీవీ రమణకుమార్‌కు జీపీఏ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత 1998లో లే అవుట్ చేసి.. ఇందులో 300 గజాల చొప్పున.. 190 ప్లాట్ల లే అవుట్ చేసి క్రయ విక్రయాలు జరిగిన్నట్లు సంబంధిత అధికారులకు వివరించిన్నట్లు తెలిపారు.

ప్రస్తుతం ప్లాట్ల యజమానుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని.. కాయాకష్టం చేసుకొని కొనుగోలు చేసిన ప్లాట్లను మాకు దక్కేవిధంగా చూసి.. మా న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరినట్లు తెలిపారు. సంబంధిత అధికారుల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్‌రెడ్డి, కె. వెంకట్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, పిట్ట రాంరెడ్డి, ముస్కు జయమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సారెస్పీ కాల్వల ద్వారా కాళేశ్వరం నీళ్లు తుంగతుర్తి కి ఇవ్వాలి

- **తాటికొండ సీతయ్య డిమాండ్**

**దశ, తుంగతుర్తి:** కాళేశ్వరం వద్ద కన్నెపల్లి మోటర్లను ప్రారంభించి పారుతున్న గోదావరి నీళ్లను ఎస్సారెస్పీ కాలువల ద్వారా తుంగతుర్తి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో గోదావరి పై అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్ ను వెంటనే ఆపే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టి కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొంగరి శ్రీనివాస్, తునికి సాయిలు, కడారి దాసు, మట్టిపెల్లి వెంకట్, గోపగాని రమేష్, దూదిగాని లింగయ్య, బర్ల సోమన్న, గాజుల యాదగిరి, బూక్య ధర్మ, యాకూ నాయక్, దశరద నాయక్, పూర్ణ నాయక్, కొండగడుపుల నాగయ్య, తునికి లక్ష్మి, బోయిని భాస్కర్, గోపగాని వెంకన్న లతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దొడ్ల బక్కలయ్య వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

**దశ, హయత్ నగర్ :** హయత్‌నగర్ పరిధిలోని గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, రాఘవేంద్రకాలనీ అధినేత దొడ్ల వెంకటయ్య తండ్రి కీర్తిశేషులు దొడ్లు బక్కలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ క్రమంలో తలాసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గౌతమి పాఠశాల మైదానంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వెంకటయ్య స్వయంగా రక్తదానం చేయడంతో పాటు, అనేక మంది పాల్గొని తలాసేమియా బాధితులకు సహాయపడేలా రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్‌నగర్ కార్పొరేటర్ శ్రీ కళ్ళెం నవజీవన్ రెడ్డి, ఫైర్ స్టేషన్ ఎస్.ఐ యాదగిరి తదితర ప్రముఖులు హాజరయ్యారు. అదే రోజు అనాథ శరణాలయాలను సందర్శించి, సబ్బులు, పప్పులు, దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సహకరించిన గౌతమి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులందరికీ దొడ్లు వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు



## ఆరంభ సూరత్వమే తప్ప ఆచరణలోకి తేలేకపోయారు

- **వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** ఆరంభ సూరత్వమే తప్ప ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను గత ప్రభుత్వం ఆచరణలోకి తేలేకపోయిందని రూ 35 కోట్లు పెట్టి నిర్మించిన మార్కెట్ గాలి వెలుతురు లేక వెలవెల పోతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మార్కెటింగ్, మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించి వాడకంలోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మూడేళ్లుగా వాడకంలో లేదన్నారు. కెసిఆర్ ప్రారంభించిన తర్వాత నాలుగు రోజులు మాత్రమే నడిపారని గాలి వెలుతురు సరిగా లేక వ్యాపారులు తిరిగి రోడ్లపై పెట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ విషయమై మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వాడకంలోకి తేవాలని కోరగా స్పందించిన వారు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను సందర్శించాల్సిందిగా తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎస్సీ లక్ష్మణ్ గౌడ్, డిఈ రవికుమార్, మార్కెట్ సెక్రటరీ ఎండి ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఈ కిరణ్ తో పాటు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కార్మికుల సంక్షేమమే పాలకవర్గ ధ్యేయం

- **సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** వ్యవసాయ మార్కెట్ లో పనిచేసే వివిధ రకాల కార్మికుల అభివృద్దే లక్ష్యంగా మా పాలకవర్గం పనిచేస్తుందని మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం ప్రాంగణంలో యార్డులో పనిచేస్తున్న కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 58 సంవత్సరాలు దాటిన కార్మికులను తిరిగి పనులలో తీసుకోవద్దని నిబంధన ఉన్నప్పటికీ వారిని తిరిగి పనులు చేసుకునేలా అవకాశం కల్పించాలని జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లకు విన్నవించినట్లు తెలిపారు. త్వరలో ఈ అంశంపై సానుకూల సమాచారం రానున్నట్లు తెలిపారు. యార్డులో పనిచేస్తున్న మహిళలకు మరుగుదొడ్లు, కార్మికులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేసేందుకు పాలకవర్గం తీర్మానం చేసిందని తెలిపారు. దడువాయిలకు గుర్తింపు కార్డులు అందజేసే విషయంపై త్వరలోనే కమిటీ నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అనంతరం యార్డులో పనిచేస్తున్న 875 మంది కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దీన్ , మార్కెట్ డైరెక్టర్లు ధరావత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, దాసరి తిరుమలరావు, మెడిమేలపు దామోదర్ రెడ్డి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని పెద్ద వెంకన్న, చిన్నోజు నర్సింహ రావు, అబ్దుల్ కరీం, వుప్పల సత్యనారాయణ, మార్కెట్ సిబ్బంది, దడువాయిలు, హమాలీలను, అర్థి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సరిపడా మస్టర్లు ఇవ్వాలి



**దశ, మంచిర్యాల :** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసిపి జివిఆర్ టెండర్ లో పనిచేస్తున్న బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల సరిపడే మాస్టర్లు నెలకు 26 మస్టర్ లు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఎస్సికేఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఆర్పి ఓసిపిలో మస్టర్ పాయింట్ వద్ద బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ లతో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, రంజిత్ లు మాట్లాడుతూ, సింగరేణి మనుగడ కోసం తమ కుటుంబాలను పోషించగలిగే, ఉపాధినిచ్చే భూములను సైతం ఇస్తే, సింగరేణి యాజమాన్యం ఉపాధి పేరుతో కనీసం వారి కుటుంబం పోషించుకోవడానికి సరిపడా కనీస మస్టర్లు ఇవ్వకపోవడం దారుణమని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి, బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 26 మస్టర్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి నెల మొదటి వారంలోనే వారికి వేతనాలు ఇవ్వాలని, పే సిప్ లు సైతం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సిఈయు శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఓసిపి పిట్ కమిటీ నాయకుడు శ్రీనివాస్, ఎస్సీకేఎస్ శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి కాసీపేట రాజేశం, బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారిపై ప్రజావాణిలో ఫిర్యాదు

- **హుజురాబాద్‌లో అక్రమ నిర్మాణాలు**



**దశ హుజురాబాద్:** పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో విఫలమైన టౌన్ ప్లానింగ్ అధికారిపై ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కొలుగూరి సూర్యకిరణ్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేకి ఫిర్యాదు చేశారు. గత సంవత్సర కాలంగా హుజురాబాద్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా, సెట్‌బ్యాక్‌లు పాటించకుండా అనేక నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ విషయమై పురపాలక సంఘం కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. సూర్యకిరణ్ ఫిర్యాదుకు స్పందించిన అదనపు కలెక్టర్, ఈ విషయంపై తప్పకుండా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులను విచారణకు ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకునేంత వరకు పోరాటం కొనసాగిస్తానని సూర్యకిరణ్ తెలిపారు.

## బహిరంగంగా మద్యం తాగడం, డిజె ఉపయోగంపై దృష్టి సారించాలి: ఎస్పీ కె నరసింహ

**దశ సూర్యాపేట ప్రతినిధి :** జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, డిజెల ఉపయోగంపై పోలీసులు దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రవాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వారితో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగంగా మద్యం తాగడం పై, డిజెల వినియోగంపై ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది కలేగా బహిరంగంగా మద్యం తాగినా, డిజెలు ఉపయోగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పెద్ద అంబర్ పేట్ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం

- **కాంట్రాక్టర్ అలసత్వం...10 రోజులు గా లక్ష్మారెడ్డి పాలెం కాలనీ లో మంచినీరు బంద్**

**దశ, పెద్ద అంబర్ పేట :** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటి పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం కాలనీలో గత 10 రోజులుగా మంచి నీరు రాకపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 10 రోజుల క్రితం కాలనీ లో ఉన్న రోడ్ నెంబర్ 2లో నూతనంగా ఒక మూడు విద్యుత్ స్థంబాలు మరియు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటానికి కాంట్రాక్టర్ నవీన్ రెడ్డి వచ్చి కాలనీలో ఉన్న 25 ఫీట్ల రోడ్ లో 7 ఫీట్లు రోడ్ లోకి స్తంభం వేయటం జరిగింది. ఇలా వేయటం కారణంగా లోపల ఉన్న HMWS వాటర్ పైప్ లైన్ మూడు పదేశాల్లో పగిలిపోయింది. అది తెలిసి కూడా అక్కడే స్తంభం నాటి వెళ్ళిపోయారు. ఇదే విషయం పై పెద్ద అంబర్ పేట్ విద్యుత్ శాఖ ఏఈ కి తెలిపిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డీ ఈ కి పిర్యాదు చేస్తే కాంట్రాక్టర్ కి చెప్తానని చెప్పి చేతులు దులుపుకున్నారని వాపోయారు.

## మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను విజయవంతం చేయండి



**దశ, మంచిర్యాల /మందమర్రి :** సింగరేణి ఏరియాలో ఆగస్టు 12 నుండి ఆగస్టు 20 వరకు ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో నిర్వహించబోయే మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిఎం జి దేవేందర్ అధ్యక్షతన మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాల గురించి సంబంధిత హెచ్వోడీ లు, యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో సమావేశం నిర్వహించి, కార్యక్రమం వివరాలను తెలియజేశారు. అనంతరం సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ శంకర్, ఏరియా హెచ్వోడి లు, అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఒరిగిన కరెంట్ స్థంభంతో పొంచి ఉన్న ప్రమాదం



**దశ, తార్నాక :** తార్నాక సండేమార్కెట్ రోడ్డులో నాగార్జుననగర్ కమ్యునిటీ హాల్ ప్రక్కన ఉన్న కరెంట్ స్థంభం ఒక వైపుకు ఒంగి పోయి ప్రక్కనే ఉన్న ట్రాన్సఫార్మర్పై పడింది. దీంతో విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతున్నాయి. ఈదురు గాలికి, వర్షానికి వైర్లు ఒకదానికి ఒకటి తాకి మంటలు చలరేగుతున్నాయి. ఒరిగి ఉన్న కరెంట్ స్థంభంతో ప్రమాదం పొంచిఉందనీ తార్నాక వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావునా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**దశ, యాచారం:** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సోమవారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగ సామ సంతోష్ ముదిరాజ్ , ఉపాధ్యక్షుడిగా మాదారం యాదగిరి ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శిగా భాషామోని లింగం ముదిరాజ్ ,కార్యవర్గంలో సామ రాఘవేందర్ , నూకం శ్రీనివాస్ , నూకం యాదగిరి, సామ బాలకృష్ణ ముదిరాజ్ , సామ రఘు ముదిరాజ్ , నూకం రామస్వామి, గుండెమోని గణేష్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సామ సంతోష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ ల ఐక్యత కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామ రాములు, నూకం యాదగిరి, సామ బాలకృష్ణ,సామ బాలరాజ్, నూకం మహేందర్,భాషమోని యాదగిరి, మేకం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్ తో మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా

- **జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి**

**దశ, మంచిర్యాల /మందమర్రి :** మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి తెలిపారు. సోమవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు పట్టణ పోలీస్ జిల్లా షీ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్, షీ టీం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రావణ్, సతీష్, జ్యోతి, శ్రీలత, పట్టణ పోలీస్ సిబ్బంది, విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి సునీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.